12వ పాఠం జూన్ 11-17

# యోసేపు, ఐగుప్తు దేశపు యువరాజు

సబ్బాతు మధ్యాహ్నము : జూన్ 11

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 41:37-46; 1రాజులు 3:12; ఆది 42; రోమా 5:7-11; ఆది 43, 44, 45.**

**కంఠతవచనం : "మరియు ఫరో-చూడుము. ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించియున్నానని యోసేపుతో చెప్పెను" (ఆది 41:41).**

ఇప్పుడు యోసేపు ఐగుప్తు దేశపు నాయకుడు. అతను ఎవరో తెలియని స్థితిలో తన సొంత సోదరులే అతనికి వంగి నమస్కారము చేయుదురు (ఆది 42) బెంజమీనును వారి వెంట తీసుకొనిరమ్మని యోసేపు చెప్పినపుడు వారు భయపడిరి (ఆది 43). వారు బెంజమీను యొక్క క్షేమమును గూర్చి ఆందోళన చెందారు (ఆది 44) శక్తిమంతుడైన ఈ అధికారి ఫరో వలె ఉన్నాడు. వారి యెడల దయ కలిగి వ్యవహరించమని వేడుకొనిరి. చివరికి, యోసేపు తానెవరో వారికి బయలుపర్చినపుడు, వారు అతనికి కీడు చేసినను దేవుడు ఆ కీడు నుండి మేలును అనుగ్రహించెను అని వారు అర్థము చేసుకున్నారు.

తరువాత జరుగబోవు సంఘటనలోను యోసేపు యొక్క విజయముకన్నా అతని సోదరుల మారు మనసుకు సంబంధించినదైయున్నవి. వారు యోసేపు నుండి వారి తండ్రి యొద్దకు, తండ్రి యొద్ద నుండి యోసేపు యొద్దకు చేసిన ప్రయాణములన్నింటిలో వారు ఎదుర్కొన్న అడ్డంకులను బట్టి యోసేపు యెడల, వారి తండ్రి యెడల వారు చేసిన దుర్మార్గపు కార్యమును జ్ఞాపకము చేసుకొని, దేవునికి వ్యతిరేకముగా వారు చేసిన పాపమును జ్ఞాఫకము చేసుకున్నారు. యోసేపు సహోదరులు వారికి కలిగిన అనుభవమంతయు వారియెడల దేవుడు చూపిన తీర్పుగా భావించారు. చివరకు అందరూ ఆనంద బాష్పాలు విడుచుట ద్వారా, వారు చేసిన అన్యాయపు కార్యములు క్షమించబడినవనే వర్తమానము పొందియున్నారు.

– జూన్ 18, సబ్బాతుదినము ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం జూన్ 12

## యోసేపు పరిపాలన చేయుటకు ఎన్నుకొనబడెను

ఆ దేశములో దేవుడు "ఏమి చేయబోవుచున్నాడో" అనే విషయాలను ఫరోకు వచ్చిన కలలను బట్టి యోసేపు ద్వారా బయలుపర్చబడెను (ఆది 41:28). తన దేవుని నమ్మవలసినదిగా యోసేపు ఫరోను పిలువలేదు. యోసేపు తక్షణమే జరుగబోవు

పరిణామములను ఎదుర్కొనుటకు క్రియాశీలకముగా స్పందించాడు. ఒక ఆర్ధికపరమైన కార్యక్రమమును సూచించాడు. ఆసక్తికరమైన విషయమేమంటే, యోసేపు చెప్పిన విషయాలన్నిటిలోనుండి ఆధ్యాత్మికపరమైన విషయాలు, దానిలో దేవుని యొక్క పాత్ర వంటి విషయాలను ఫరో విడిచి వేసి యోసేపు సూచించిన ఆర్ధికపరమైన కార్యక్రమమును మాత్రమే స్వీకరించాడు.

**ఆది 41:37-57 చదువుడి. యోసేపు విజయము వెనుక దేవుని స్థానము ఏమిటి?**

..............................................................................................

ఆ దేశములో ముందు ముందు ఎదురయ్యే సమస్యలను ఫరో యొక్క కలల భావము రూపములో యోసేపు వివరించినందుకు అతడికి ఆ బాధ్యతను నిర్వహించమని అప్పగించలేదు గాని, రాబోవు సమస్యను ఎదుర్కొనుటకు యోసేపు యొద్ద పరిష్కారమార్గము ఉంది గనుక "ఆ మాట యుక్తమైనది గనుక" (ఆది 41:37). ఫరో సేవకుల దృష్టిలో కూడా యోసేపు యొక్క సలహా యుక్తమైనది గనుక అతనికి ఆ బాధ్యత అప్పగించబడెను. ఫరో తీసుకున్న ఆ నిర్ణయము మతపరమైనదిగా కాకుండా ఎక్కువగా రాజ్యము మరియు ప్రజలకు సంబంధించిన ప్రయోజనము అందులో ఎక్కువగా ఉన్నది. యోసేపు తెలివైనవాడు వివేకము గలవాడు గనుక (ఆది 41:39) యోసేపునందు "దేవుని యొక్క ఆత్మ సన్నిధి వున్నదని ఫరో గుర్తించెను గనుక (ఆది 41:38). అతని దేవుడు అదంతయు తెలియపర్చెను. జ్ఞానమును అనుగ్రహించెను గనుక (ఆది 41:33ను రాజు 3:12తో పోల్చుడి) కార్యనిర్వాహక బాధ్యతలను యోసేపునకు అప్పగించబడెను.

బైబిలులో పొందుపరచినట్టి సమాచారమంతయు ఆనాటి ఐగుప్తు దేశము యొక్క చారిత్రాత్మకమైన పరిస్థితులకు అనుగుణ్యముగా ఉన్నవి. పురాతన ఐగుప్తు దేశములో అవసరతను బట్టి విదేశీ ప్రధానమంత్రిని నియమించుట రాజకీయపరముగా అసాధారణమైన విషయమేమి కాదు కాబట్టి ఫరో యోసేపును ప్రధానమంత్రిగా నియమించెను.

అటు తరువాత వచ్చిన 7 సం॥ల కాలములో "విస్తారముగా ధాన్యము" పండుట వలన దానినంతటిని సేకరించడం జరిగింది (ఆది 41:49). మానవులకు అతీతమైన రీతిలో దేవుడు అనుగ్రహించెను అనుటకు అది ఒక గురుతైయున్నది. సముద్రపు ఇసుకవలె (ఆది 41:49) అనే పోలిక "దేవుడనుగ్రహించిన దీవెనను అది బయలుపర్చుచున్నది". (ఆది 22:17) యోసేపు వ్యక్తిగతముగా కూడా తన పరిపాలనంతటిలోను దేవుడు తనను ఫలభరితముగా వాడుకున్నాడనియు, ఆ దేవుడే తన వెనుక ఉండి, రెండు విషయాలను నెరవేర్చెనని నమ్మాడు. యోసేపునకు ఇద్దరు కుమారులున్నారు. వారి పేర్లు ద్వారా యోసేపు

పొందిన దేవుని అనుగ్రహమును అనుభవముతో గ్రహించాడు. అతడు తన జీవితములో పొందిన బాధకు సంబంధించిన జ్ఞాపకములు "ఆనందమునకు" మార్చబడినవి అనుటకు సూచనగా తన జ్యేష్ఠ కుమారునికి 'మనష్షే" అను పేరు పెట్టెను. తాను వేదన పొందిన దేశములో దేవుడతనిని అభివృద్ది పరచెనని చెప్పి రెండవ కుమారునికి "ఎఫ్రాయిము" అను పేరు పెట్టెను. ఒక చెడు విషయాన్ని దేవుడు ఎంత మంచి విషయముగా మార్చాడు అనుటకు ఇదొక శక్తివంతమైన ఉదాహరణ.

**మనము జీవించుచున్న జీవిత విధానముల ద్వారా మన దేవుని యొక్క నిజ స్వరూపమును ఏయే మార్గముల ద్వారా ఇతరులకు చూపించగలము?**

సోమవారం జూన్ 13

## యోసేపు తన సహోదరులను ముఖాముఖిగా ఎదుర్కొనెను

యాకోబు తాను నివసించుచున్న దేశములో కరువు ఏర్పడినందున ఐగుప్తుకు వెళ్ళి ధాన్యమును కొని తెమ్మని తన కుమారులను పంపించెను. ఈ ఆలోచన యాకోబుకు కలిగినదే (ఆది 42:1). తన ఆధీనములో లేని పరిస్థితులకు గురి కాబడిన యాకోబు తన వృద్ధాప్యములో చేసిన పని వలన ఆశ్చర్యకరముగా తాను ఎంతో దుఃఖించిన తన కుమారుని కలుసుకొనబోవుచున్నాడు.

రెండు ప్రధానమైన విషయాల ద్వారా దేవుడు కలుగజేసుకుంటాడు అనే విషయము రుజువగుచున్నది. మొదటగా యోసేపు యొక్క కలలు నెరవేరినట్లు ఒకటి చూపిస్తుంది. యోసేపునకు కలిగిన ప్రవచన కలలు "మీ పనలు నా పనను చుట్టుకొని నా పనకు సాష్టాంగపడెను" (ఆది 37:7). అదే విషయము ఇప్పుడు సంభవింపబోవుచున్నది. "యోసేపు ఆ దేశమంతటి మీద అధికారియై యుండెను" (ఆది 42:6). మరియు అతడు ఆ దేశమునకు ప్రభువైన వాడుగా గుర్తింపు పొందినవాడు (ఆది 42:30,33). యోసేపునకు వున్న శక్తివంతమైన హోదాకు తన సోదరులు వచ్చి ముఖములు నేలను మోపి అతనికి వందనములు చేసిరి" (ఆది 42:6). తన కలను గూర్చి యోసేపును ఎగతాళి చేసి ఆ కల నెరవేరిందని ఊహించిన ఆ 10 మంది సోదరులే ఇప్పుడు నమస్కారము చేయుట ద్వారా ఆ కల నెరవేరినది (ఆది 37:8).

రెండవదిగా : దేవుని సంకల్పము చొప్పున సంభవించిన ఈ కలయిక ఒక జవాబుగా లేక ఒక స్పందనగా వర్ణించబడినది. భాషాపరమైన మరియు సందర్భ సహితమైన పలుకులు ఈ రెండు సంఘటనల మధ్య పొందిన న్యాయపరమైన ప్రతిఫలముగా పరిగణింపబడినది. "వారు ఒకనితో ఒకరు మాటలాడుకొనిరి" (ఆది 42:21) అదే పద జాలమును వారు

యోసేపునకు వ్యతిరేకముగా కుట్ర పన్నుతున్నపుడు కూడా వాడియున్నారు (ఆది 37:19) ఆ సోదరులు చెరసాలలో గడిపిన దినములు (ఆది 42:17) యోసేపు చెరసాలలో గడిపిన దినములకు సూచనగా ఉన్నవి (ఆది 40:3,4) వాస్తవానికి యోసేపు యొక్క సహోదరులు ఇప్పుడు వారికి సంభవించుచున్న విషయాలు బహుశ 20 సంవత్సరాల క్రితము వారు యోసేపు యెడల చేసినవిగా ఉన్నట్లు వారు గుర్తించారు.

"అప్పుడు వారు - నిశ్చయముగా మన సహోదరుని యెడల మనము చేసిన అపరాధమునకు శిక్షపొందుచున్నాము. అతడు మనలను బతిమాలుకొనినప్పుడు మనము అతని వేదన చూచియు వినకపోతిమి. అందువలన ఈ వేదన మనకు వచ్చెనని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి (ఆది 42:21).

రూబేను ఈ విధముగా మాట్లాడియున్నాడు "అతని రక్తాపరాధము మన మీద మోపబడుచున్నది" (ఆది 42:22) మరియు అతని రక్తము చిందింపకుడి. అని వారిని హెచ్చరించిన విషయము కూడా ఇప్పుడు వారికి జ్ఞాపకము వచ్చుచున్నది. దీనంతటిని బట్టి వారు గతములో చేసిన పొరపాట్లు ఇప్పుడు వారిని వెంటాడుతున్నట్లు తెలుసుకున్నారు.

**మనము అనేకమంది "మనము విచారించుచున్న కొన్ని పనులను నిజముగానే చేసియున్నాము. మనము చేసిన కార్యములకు తగిన ఏ అంతస్తులోనైనా ఎట్లు ప్రతీకారమును చెల్లించగలము? యేసు ద్వారా మనకు పాపక్షమాపణ లభించును అని దేవుడు చేసిన వాగ్దానము ఎందువలన మనకు చాలా ప్రాముఖ్యమైనది. ఎందువలన మనము దానిని అంగీకరించాలి? (రోమా 5:7-11).**

మంగళవారం జూన్ 14

## యోసేపు మరియు బెన్యామీను

రాహేలుకు పుట్టి తన యొద్ద మిగిలియున్న బెన్యామీను వారితో ఐగుప్తునకు పంపించడానికి యాకోబు అంత అనుకూలముగాలేడు. యోసేపును అప్పటికే పోగొట్టుకున్నాడు గనుక, ఇతనిని కూడా పోగొట్టుకుంటాడేమో అని యాకోబు భయపడుతున్నాడు.

**(ఆది 43:6-8) ఎప్పుడైతే వారికి ఆహారము పూర్తిగా లేకుండాపోయినదో (ఆది 43:2) మరియు బెన్యామీనును క్షేమముగా ఇంటికి తిరిగి తీసుకొని వస్తానని యూదా వాగ్దానము చేసినపుడు (ఆది 43:9) యాకోబు బెన్యామీనుతో సహా తన కుమారులందరిని ఐగుప్తుకు రెండవసారి పంపుటకు అంగీకరించెను?**

**ఆది 43 చదువుడి. అక్కడ జరిగిన సంఘటనల మధ్య బెన్యామీను ఉండుట వలన ఎటువంటి ప్రభావము చూపినది?**

.............................................................................................

అక్కడ జరుగుచున్న సంఘటనల మధ్య బెన్యామీను భౌతికముగా ఉండుట వలన ఒక ప్రాధాన్యత ఏర్పడినది. యోసేపు యెదుట తన సోదరులందరు నిలువబడినపుడు యోసేపు కేవలం బెన్యామీను వైపే చూస్తున్నాడు. అతనినొక్కడినే "సహోదరుడా" అని పిలిచెను (ఆది 43:29). బెన్యామీనును పేరు పెట్టి పిలిచినపుడు మిగిలిన తన సహోదరులెవ్వరిని సహోదరులుగా గుర్తించలేదు. వారిని కేవలం "మనుష్యులు" అని పిలువబడిరి (ఆది 43:16).

బెన్యామీనును యోసేపు "నా కుమారుడా" అని పిలిచెను. ఆవిధముగా అతని యెడల తన ప్రత్యేకమైన అనురాగమును చూపించెను (ఆది 43:29ను ఆది 22:8తో పోల్చిచూడుడి) బెన్యామీను యెడల యోసేపు ఇచ్చిన దీవెన "కరుణకు" సూచనగా ఉన్నది. ఒకనాడు యోసేపు ఆ కరుణ కొరకు బ్రతిమిలాడుకున్నాడు కాని అది అతనికి దొరకలేదు (ఆది 42:41) తన సోదరుల నుండి తనకు లభించని 'కరుణను' యోసేపు బెన్యామీనుకు చెల్లించెను.

యోసేపు యొక్క సహోదరులు, వారి గోనె సంచులలో ధాన్యముతో పాటు డబ్బులు తిరిగి దొరుకుట వలన, వారిని దొంగలుగా భావించి చెరసాలలో వేస్తారేమో అని భయపడుచుండగా, యోసేపు వారికి విందు భోజనమును సిద్దపర్చుచున్నాడు. బెన్యామీను వారి మధ్యన ఉన్నాడు కాబట్టి యోసేపు అతని నిమిత్తమై వారందరికి విందు భోజనము ఏర్పాటు చేసెను. వారందరు వారి యొక్క వయస్సు ప్రకారము విందు భోజన బల్ల యొద్ద కూర్చున్నపుడు అందరికంటే చిన్నవాడైన బెన్యామీను చివర కూర్చున్నాడు. అతనికి 5 రెట్లు ఎక్కువ ఆహారము వడ్డించబడెను (ఆది 43:33, 34) యోసేపును యాకోబు ఎక్కువ ప్రేమతో చూచినపుడు వీరందరు అసూయపడినట్లు ఈ సమయములో బెన్యామీను యెడల చూపించిన ఆ ప్రత్యేకతకై వారు అసూయపడలేదు (ఆది 37:3,4).

ఆ విధముగా బెన్యామీనుకు ప్రత్యేకముగా అభిమానము చూపించుటవలన వారు అసూయతో చూస్తారా లేక మంచి హృదయముతో చూస్తారా అనే విషయాన్ని తెలుసుకొనుటకు యోసేపు ఆవిధముగా చేసి యున్నాడు. తన సహోదరులకు యోసేపు భాష అర్థము కాదు గనుక వారు స్వేచ్ఛగా కూడా వారి భాషలో మాట్లాడుకొనవచ్చుననియు, అప్పుడైనా వారి మనస్తత్వమును తెలుసుకొనవచ్చునని యోసేపు తలంచెను. యోసేపు చిన్నవాడైన సోదరుని

గోనె సంచిలో తాను స్వయముగా త్రాగుటకు ఉపయోగించే వెండి గిన్నెను దాచి పెట్టమని చెప్పెను –ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 228., 229.

**బుధవారం** **జూన్ 15**

## భవిష్యత్తును నిర్ణయించుటకు ఉపయోగించబడిన గిన్నె

**ఆది 44 చదువుడి. భవిష్యత్తును నిర్ణయించుటకు ఉపయోగించబడిన గిన్నెను యోసేపు గోనె సంచిలోనే ఎందుకు దాచెను? ఇతర సోదరుల గోనె సంచిలో ఎందుకు పెట్టలేదు?**

.................................................................................................................

ఈ వృత్తాంతమంతయు అంతకు పూర్వము జరిగినట్లుగానే ఉన్నది. ముందు జరిగినట్లే సోదరుల గోనె సంచులను ఆహార ధాన్యముతో నింపి, ప్రత్యేకించి బెన్యామీను యొక్క సంచిలో తాను పానము చేయు గిన్నెను పెట్టమని అక్కడి మనుష్యులకు సూచనలిచ్చెను.

ఇప్పుడు ఈ సంఘటనలు వేరొక రూపు దిద్దుకుంటున్నాయి. ముందు జరిగిన యాత్రలో సోదరులు రెండవసారి ఆహారము కొరకు వచ్చునప్పుడు వారి వెంట బెన్యామీనును తీసుకొని వస్తామని చెప్పి వెళ్ళారు. ఇప్పుడు ఐగుప్తులో యోసేపు ముఖమును చూచుటకు వెళ్ళుచున్నారు. ఇంతకు పూర్వము జరిగిన సంఘటనలో అందరి గోనె సంచులలో ఒకే విధమైన డబ్బు మూట ఉండెను. ఈ ప్రయాణములో మాత్రము బెన్యామీను ఒక్కడిని వేరు చేసి అతని గోనె సంచిలో యోసేపు గిన్నె ఉంచబడినది. అందుచేత యోసేపు యొక్క గిన్నెను దొంగిలించాడనే నేరము క్రింద బెన్యామీను చెరసాలలోనికి వెళ్ళవలసియున్నది.

“యోసేపు భవిష్యత్తును నిర్ణయించుటకు ఉపయోగించబడిన గిన్నెను వాడెను. అనగా ఆ గిన్నెలో ఒక అద్భుతమైన శక్తి ఉందని అతడు నమ్ముట లేదు గాని, అతడు సోదె చెప్పే శాస్త్రమును, నమ్మువాడు కాదు గాని, వారి జీవిత రహస్యాలు అతడు చదువగలడని వారిని నమ్మించుటకు యోసేపు ఆవిధముగా చేసెను” ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 229.

“మంత్రగిన్నె” అని పిలువబడిన గిన్నె కేవలం అతని సోదరుల యొక్క హృదయ రహస్యములను తెలుసుకొనుట ద్వారాను మరియు వారు దేవుని యెడల చేసిన నేరమును అంగీకరించేవిధముగా వారిలో మార్పు తీసుకొని వచ్చుటకును యోసేపు ఆవిధముగా చేసెను. ఈ విషయాలన్ని యూదా ఈ విధముగా వివరించాడు. “దేవుడే నీ దాసుల నేరము కనుగొనెను” (ఆది 44:16) అని వారు యోసేపు యెడల చేసిన నేరమును ఒప్పుకొనిరి. ఆ విలువైన వెండి గిన్నెను దొంగిలించుట ద్వారా తీవ్రమైన శిక్షకు అర్హులనియు, ఆ విషయములో

ఇతర సహోదరులు ఏమందురో అనే వివరణ పొందుట కొరకు ఆవిధముగా చేసెను.

సహోదరులు చూపించిన భావావేశము మరియు వారి ప్రతి స్పందనము చాలా ప్రాముఖ్యమైనది. ఆ బాధను అనుభవించుటలో సహోదరులందరు ఐక్యముగా నిలువబడిరి. ఒకవేళ అటువంటి ఆలోచనలేని యెడల వారు యోసేపును పోగొట్టుకొనినట్లు ఈసారి బెన్యామీను కూడా పోగొట్టుకున్నచో అది వారి తండ్రి యొక్క ప్రాణాలకు హాని సంభవించునని అందరూ బాధకు గురయ్యారు. అటు తరువాత బెన్యామీనుకు బదులు శిక్ష అనుభవించుటకు యూదా ముందుకు రావడం గొప్ప విషయము (ఆది 44:33). నిరపరాధియైన ఇస్సాకుకు బదులు అతని స్థానములో గొఱ్ఱె పొట్టేలు దహనబలిగా వధింపబడినట్లు (ఆది 22:13తో పోల్చి చూడుడి) ఇక్కడ యూదా బెన్యామీనుకు బదులుగా ఒక చెర పట్టబడిన బానిసగా ఉండుటకు తన సుముఖతను తెలియపర్చాడు. తన తండ్రి అకారణముగా చనిపోవుటకు బదులు యూదా ఒక ప్రత్యామ్నాయముగా, ఒక దహనబలిగా అర్పింపబడుటకు తనను తాను నిరూపించుకున్నాడు (ఆది 44:34).

**యూదా యొక్క స్పందనలో ఎటువంటి ప్రేమ సూత్రము ఉదహరింపబడినది? ప్రత్యామ్నాయముగా అనగా అర్థమేమిటి? రక్షణకు సంబంధించిన బైబిలు సంబంధమైన ప్రేమను వివరించగలడు? (రోమా 5:8 చూడుడి).**

గురువారం జూన్ 16

## నేను మీ సహోదరుడైన యోసేపును

**ఆది 45 చదువుడి. ఈ వృత్తాంతములో ప్రేమ, విశ్వాసము మరియు నిరీక్షణ సంబంధించి ఎటువంటి పాఠములను కనుగొనగలము?**

..............................................................................................

తన తండ్రి అని (నా తండ్రి)కి వచ్చు అపాయమును నేను చూడవలసి వచ్చును. (ఆది 44:34) అని నా తండ్రి అనగానే యోసేపు బిగ్గరగా ఏడ్చెను. (ఆది 45:1) తరువాత అతను ఎవరో తన సహోదరులకు తెలియపర్చెను. అదే పరిచయ వాక్యములు తరచుగా దేవుడు తనను తాను బయలుపర్చుకున్నపుడు (నిర్గమ 6:3; యెహె 20:9). వాడిన పద జాలమది. ఆ దిశగా మనము సంఘటనను చూచినపుడు దేవుడు కూడా అక్కడ తనను తాను బయలుపర్చుకున్నాడు. అనగా మానవుని జీవితములో ఎన్ని బలహీనతలున్నను దేవుని అనుగ్రహము వలన సర్వమును సమకూడి మేలు జరుగునట్లు ఆయన పరిపాలకుడై యున్నాడనే విషయము ఇక్కడ కనిపించుచున్నది.

యోసేపు యొక్క సోదరులు ఏమితింటున్నారో, ఏమి వింటున్నారో, ఏమి చూస్తున్నారో

అంతటిని పరిశీలనగా చూసినప్పుడు వారికేమి అర్థము కాలేదు. అందువలన యోసేపు మరొకసారి “నేను మీ సహోదరుడునైన యోసేపును” (ఆది 45:4) అని రెండవసారి చెప్పినపుడు మీరు ఎవరినైతే ఐగుప్తునకు అమ్మివేసారో” (ఆది 45:4) అని వినగానే వారపుడు నమ్మారు.

అప్పుడు యోసేపు తన మాటలను కొనసాగిస్తూ “దేవుడు నన్ను పంపించెను” (ఆది 45:5) ఈ విధముగా దేవుని నామమును అక్కడ ప్రస్తావించుటలో రెండు ఉపయోగములున్నవి. మొదటగా, తన సహోదరుడైన యోసేపునకు వారి మీద ఎటువంటి ద్వేష భావము లేదని వారు తెలుసుకోగలిగారు. రెండవదిగా, దేవుని హస్తము ఆ సంఘటనలో ఉన్నదనే విశ్వాసము బలముగా చూపించుటే గాక వారి విమోచనము కొరకు, వారి సంతానము యొక్క మనుగడ కొరకు ఆవిధముగా జరిగినదని గొప్ప నిరీక్షణను వ్యక్తపర్చుట జరిగింది (ఆది 45:17).

తన తండ్రిని ఐగుప్తునకు తీసుకొని వచ్చుటకు తన సోదరులను వెళ్ళమని యోసేపు వారిని కోరెను. వారు ఐగుప్తునకు వచ్చిన తరువాత గోషెనులో జీవించుటకు వీలుగా ఏర్పాట్లు చేయుదునని చెప్పెను. ఆ ప్రాంతము సారవంతమైన భూమితో పాటు గొఱ్ఱెల మందలకు పశువులమందలకు అవసరమైన పచ్చిక బయలు కలిగిన ప్రాంతము (ఆది 45:10,18) వారు ప్రయాణము చేయుటకు  వీలుగా బండ్లను ఏర్పాటు చేసెను. అలా చేయుట ద్వారా యాకోబు తన కుమారులు అబద్దమాడుట లేదని నమ్మి వారితో వెళ్ళుటకు ఒప్పుకొనును (ఆది 45:27) ప్రయాణ ఏర్పాట్లను చూచినపుడు యోసేపు జీవించియున్నాడని యాకోబు నమ్మెను (ఆది 37:35; 44:29) ఇపుడు అన్ని విషయాలు మంచిగానే ఉన్నవి. యాకోబు యొక్క 12 కుమారులు సజీవముగా ఉన్నారు. యాకోబు “ఇశ్రాయేలుగా పిలువబడెను”. (ఆది 45:28). చాలా శక్తివంతమైన రీతిలో దేవుని అనుగ్రహము వారి యెడల ప్రత్యక్షమైనది.

**అవును యోసేపు తన సహోదరులయెడల దయతో వ్యవహరించాడు. వారిని, ఆవిధముగా సన్మానించుటకు అతడు అన్నివిషయాలలో ఎటువంటి కొదువ లేని స్థితిలో ఉన్నాడు. మనము యోసేపు వలె చేయగలమా?**

**శుక్రవారం** **జూన్ 17**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 224-232.

"యోసేపు మరియు అతని సహోదరులు" పుటలు 213-223 "యోసేపు ఐగుప్తులో" చదవండి.

యాకోబు యొక్క కుమారులకు ఆ 3 దినములు ఖైదీలుగా బంధించడము వారికి చేదు అనుభవము. గతములో వారు చేసిన పొరపాట్లను ముఖ్యముగా యోసేపు యెడల వారు చూపించిన దుర్మార్గపు వైఖరి జ్ఞాపకము చేసుకున్నారు. యోసేపు సహోదరులు వేగులవారుగా వచ్చారని నిర్ధారణ చేస్తే, వారు వేగులవారు కాదని నిరూపించుకొనుట సాక్ష్యములను వారు తెచ్చుకోలేరు. అటువంటి పరిస్థితిలో వారందరు మరణించవలసియున్నది లేక బానిసలుగా ఇక్కడే ఉండవలసి వస్తుంది. యోసేపునకు కలిగిన నష్టము వలన ఈసారి బెన్యామీను తన యొద్ద నుండి వెళ్ళిపోయిన యెడల వారి తండ్రి ఒప్పుకుంటాడా? వారు యోసేపును ఒక బానిసగా అమ్మేశారు. అందువలన దేవుడు వారిని శిక్షిస్తున్నాడనే భయము వారిని వెంటాడుతూ ఉంది. వారిని దేవుడు బానిసలనుగా చేయునేమో అనే అనుమానము కూడా వారికున్నది. యోసేపు తన తండ్రి మరియు సోదరులు ఆహారము లేక బాధపడుచున్నారని గ్రహించాడు. తన సోదరులు వారు తన యెడల చేసిన పాపము విషయమై మారు మనసు పొందారని అతడు నమ్మాడు. అతనిని సహోదరులు ఏవిధముగా చూచారో ఆవిధంగా, దుర్మార్గముగా బెన్యామీను యెడల ప్రవర్తించారని నమ్మాడు. ఎలెన్ జి వైట్, ఆధ్యాత్మిక వరములు, పుస్తకము 3, పుట 155, 156.

"యోసేపు తృప్తి చెందాడు. అతడు తన సహోదరులలో వారి పాపము విషయమై నిజమైన మారుమనసు పొందారని వారిలో చూచాడు" -ఎలెన్ జి వైట్, ఆధ్యాత్మిక వరములు, పుస్తకము 3, పుట 165.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మీ తరగతి గదిలో గురువారం నాడు జరిపిన బైబిలు అధ్యయనములో, యోసేపునకు పరిస్థితులు అనుకూలించకుండా, ఉన్నట్లయితే తన సహోదరుల యెడల అతడు అంత మంచి భావముతో మెలిగేవాడా?
2. ఏ విషయాలలో యోసేపులో రానైయున్న క్రీస్తును చూడవచ్చును. క్రీస్తు ఎదుర్కొనినదేమిటి?
3. యోసేపు తన సోదరులను పరీక్షించెను? దేవుడు కూడా ఏ రీతులలో మనలను పరీక్షించును?

❖❖❖